పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 16 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్, వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే మేము సైతం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం దేవరకొండలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించుకోవాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆయన పుట్టిన రోజున పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, చంద్రమౌళి, బాబా, అఫ్రోజ్, జమీర్ బాబా, లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవాలి

● ఐఓసీఎల్ సేల్స్ ఆఫీసర్ దిలీప్‌నాయక్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 16 : ప్రతి వ్యక్తి ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవాలని ఐఓసీఎస్ సేల్స్ ఆఫీసర్ ప్రదీప్‌నాయక్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిలాజ ఇంధనాలను మరింత పొదుపుగా వినియోగించుకునే విధంగా ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం, చక్కని పర్యావరణాన్ని అందించేందుకు ఇంధన వనరులును పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో

ఇండియన్ గ్యాస్ యానమాన్యంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కట్టంగూర్, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆదివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతుభరోసా, రైతు రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గజ్జి రవి, బూరుగు సత్తయ్య, పెరక మల్లయ్య, కోనేటి ఎల్లయ్య, గద్దపాటి అంజయ్య పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు : సీపీఎం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేయడంపై నిరసనగా ఈ నెల 18, 19 తేదీల్లో మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలు చేపట్టనున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణాకు కేంద్రం తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎన్‌డీఏ కూటమిలోని రాష్ట్రాలకే పెద్ద ఎత్తున నిధులు తరలించుకెళ్లారని పేర్కొన్నారు. ఈ నెల 18న మండల కేంద్రాల్లో, 19న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ధర్నాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు నూకల జగదీశ్చంద్ర, మల్లు గౌతంరెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రెమిడాల పరుశురాములు, రొండి శ్రీనివాస్, అయూబ్, రామ్మూర్తి, దయానంద్, కరీమున్నిసా పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కుర్ర సైదానాయక్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.8,350కోట్ల నిధులను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో నల్లగొండ పట్టణంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో జగన్‌నాయక్, జగన్, మణి, తరుణ్, ఈశ్వర్, కల్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీతో కలుషితమవుతున్న తాగునీరు

పైప్‌లైన్ లీకేజీ గుంతలో నిల్వ ఉన్న నీరు

కట్టంగూర్, ఫిబ్రవరి 16 : మండలంలోని పందనపల్లి గ్రామంలోని మూడవ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నది. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసేందుకు నెలక్రితం గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ ప్రాంతంలో గుంత తీశారు. ఆ తర్వాత పనులు చేపట్టకుండా వదిలేశారు. దాంతో లీకైన నీటితో పాటు వీధుల్లో పారుతున్న మురుగు నీరు కూడా ఆ గుంతలో చేరుతున్నది. గుంతలో నీరు నిల్వ ఉండి అవే నీరు తిరిగి పైపుల్లో చేరుతుండడంతో తాగునీరు కలుషితమవుతున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. ఆ మురుగు నీరే తమ ఇండ్లల్లోని నల్లాలో వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ జాగా.. దర్జాగా కబ్జా

● ఆక్రమణకు గురవుతున్న ఎన్నెస్పీ స్థలాలు
● రాజకీయ జోక్యంతో అధికారుల ఆదేశాలు బేఖాతర్

ఆక్రమించిన భూమి వద్ద పైప్‌లైన్ డైరెక్షన్ మార్పు

ఎన్నెస్పీ భూమిలో బోరు వేస్తున్న అక్రమణదారులు

నందికొండ, ఫిబ్రవరి 16 : నాగార్జునసాగర్‌లో ఉన్న ఎన్నెస్పీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. రాజకీయ జోక్యంతో అధికారులు సైతం చేతులెత్తేస్తుండడంతో ఏకంగా ఆయా స్థలాల్లో నిర్మాణాలు కూడా వెలుస్తున్నాయి. నాగార్జునసాగర్‌ను గత ప్రభుత్వం నందికొండ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలపై ఎన్నెస్పీ అధికారులు పర్యవేక్షణ కరువవడంతో ఆ స్థలాలను కొందరు దర్జాగా కబ్జా చేస్తున్నారు. పైలాన్, హిల్‌కాలనీల్లో ఉన్న ఎన్నెస్పీ భూములను ప్రజా ప్రతినిధుల అండదండలతో కొందరు యథేచ్ఛగా ఆక్రమించి క్రయ విక్రమాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు. ఇటీవల హిల్‌కాలనీలో ఎన్నెస్పీ స్థలాన్ని కొందరు ఆక్రమించి ఇతరులకు విక్రయించారు. ఆక్రమించిన స్థలంలో కాలనీకి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ ఉండడంతో కబ్జా దారులు దానిని ప్రైవేటు వ్యక్తుల సాయంతో పక్కకు మార్చారు. నీటి సరఫరా చేసే ఎన్నెస్పీ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే పైప్‌లైన్‌ను కబ్జాదారులు దర్జాగా మార్చుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

బోరు పనులు అడ్డుకున్న అధికారులు

ఆదివారం తాము కబ్జా చేసిన స్థలంలో బోరు వేస్తుండగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్నెస్పీ అధికారులు దానిని అడ్డుకున్నారు. దాంతో కబ్జాదారులు ఎన్నెస్పీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇప్పటికైనా ఎన్నెస్పీ అధికారులు కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

> విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపాం : ఎన్నెస్పీ డీఈ శ్రీనివాస్

ఎన్నెస్పీ స్థలాలు ఆక్రమిస్తున్న విషయం మా దృష్టికి వస్తే కబ్జాదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నాం. హిల్‌కాలనీలో స్థలం ఆక్రమణ, కాలనీకి మంచి నీటి సరఫరా చేసే పైపులైన్ మార్పు విషయాన్ని కూడా ఉన్నతాధికారులకు తెలియజేశాం. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడ ఫిర్యాదు చేశాము. కబ్జాదారులు ప్రజాప్రతినిధుల అండతో ఎన్నెస్పీ భూములను ఆక్రమణ చేసి విక్రయించుకోవడం వాస్తవమే.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి విరాళం

నకిరేకల్, ఫిబ్రవరి16 : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నకిరేకల్‌శాఖ భవన నిర్మాణానికి ఆకారం గ్రామానికి చెందిన బద్దం పద్మ, జానకిరామ్‌రెడ్డి ఆదివారం రూ.1,00,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా దాతకు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కందాల పాపిరెడ్డి, సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం, ప్రధాన కార్యదర్శి కందుల సోమయ్య, సభ్యులు వీరమల్ల రవీందర్, వెంకటనారాయణ, మంటిపల్లి రాములు, ప్రచార కార్యదర్శి శివకోటి ఆంజనేయులు పాల్గొన్నారు.

సహ చట్టం ఆక్టివిస్ట్ ఫోరం జిల్లా కోశాధికారిగా సైదులు

త్రిపురారం, ఫిబ్రవరి 16: సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ ఫోరం జిల్లా కోశాధికారిగా మండలానికి చెందిన పడిశాల సైదులును నియమించారు. ఈ మేరకు బుధవారం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల గణేశ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడానికి కృషి చేస్తానన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చిట్యాల, ఫిబ్రవరి 16 : పట్టణంలోని సత్సంగ్ కేంద్రంలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

మునుగోడు, ఫిబ్రవరి16 : మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లయ్య, నర్సింగ్ రావు, సుప్రియ, ఉదయశ్రీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు శేఖర్, రవి, సతీశ్, మహేశ్, లింగస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న కార్మికులు

చిట్యాల, ఫిబ్రవరి 16 : మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేపూరి బాబూరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాబూరావు గతంలో టెర్రిగోల్డ్ ఇండియా లిమిటెడ్ సంస్థలో పని చేశాడు. విషయం తెలుసుకున్న సంస్థకు చెందిన కార్మికులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 26,100 ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో మర్రి తిరుమల్‌రెడ్డి, నూతి వెంకటేశం, ఆవుల జానయ్య, తెల్సూరి సైదులు, ఆనగంటి సైదులు, జెల్ల రాంబాబులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకిరేకల్, ఫిబ్రవరి 16 : నకిరేకల్ పట్టణకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో సోమవారం పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సాయిగణేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు నకిరేకల్ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చికెన్ షాపులు వెలవెల..

జనంతో కిటకిటలాడుతున్న నల్లగొండలోని మటన్ దుకాణం

గిరాకీ లేక వెలవెల బోతున్న చికెన్ షాపు

కోళ్లకు బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాపిస్తున్నదనే ప్రచారం నేపథ్యంలో ప్రజలు చికెన్ తినడం తగ్గించారు. దాంతో చికెన్ షాపులకు గిరాకీ తగ్గింది. దుకాణాలు జనం లేక వెల వెలబోతున్నాయి. మాంస ప్రియులు చికెన్‌కు ప్రత్యామ్నాయంగా మాంసం, చేపలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రలో మటన్ దుకాణాలు జనంతో కిటకిటలాడాయి. ప్రకాశం బజార్, దేవరకొండ రోడ్డు, హైదరాబాద్ రోడ్డులో ఉన్న మటన్ షాపుల్లో జనం కిక్కిరిసి కనిపించారు. – నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

రోడ్డు తవ్వారు.. కంకర పరిచారు

● అసంపూర్తి రోడ్డుపై ప్రయాణం నరక ప్రాయం
● ప్రమాకరంగా మారిన రంగం తండా రోడ్డు

అసంపూర్తిగా ఉన్న అంతంపేట -రంగంతండా రోడ్డు

మర్రిగూడ, ఫిబ్రవరి 16 : గట్టుప్పల మండలంలోని అంతంపేట నుంచి రంగం తండా వరకు రోడ్డు పూర్తిగా కంకరమయంగా మారడంతో ప్రజలు, వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర పర్చి 5 నెలలు అవుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

రూ. 1.75 కోట్లు మంజూరు

అంతంపేట నుంచి రంగంతండా మీదుగా హజనాతండా వరకు బీటీ రోడ్డును నిర్మించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.75 కోట్లను విడుదల చేసింది. దాంతో 2023 సెప్టెంబర్‌లో అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రంగం తండా వరకు రోడ్డు పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి మట్టి పోయిన అనంతరం కంకర పరిచి రోలింగ్ చేశాడు. అంతలో సాధారణ ఎన్నికలు రావడంతో పనులు నిలిచి పోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా రోడ్డు పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

అంతంపేట, గట్టుప్పల, నారాయణపురంలో నిత్యావసరాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులకు ఆయా తండాల ప్రజలు నిత్యం రాక పోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై కంకర తేలి ఉండడంతో వాహన దారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ద్విచక్రవాహన దారులు జారీ కందపడుతున్నారని తండా వాసులు తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఈ విషయమై పంచాయతీరాజ్ మునుగోడు ఏఈ సతీశ్‌రెడ్డి వివరణ కోరగా 2023లో కాంట్రాక్టర్ చేసుకున్న అగ్రిమెంట్ సమయం అయిపోయిందని, అగ్రిమెంట్ పొడిగించాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. వారి నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

> బైక్‌లు దెబ్బ తింటున్నయ్

కంకర తేలిన రోడ్డుపై బైక్‌లు నడపడం వల్ల టైర్లు దెబ్బతింటున్నాయి. రాళ్ల కారణంగా బైక్ స్లిప్ అయి కింద పడి దెబ్బలు తగుతున్నాయి. దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నం. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా చేయాలి.

-రమావత్ రాజునాయక్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన శ్రావణ్‌కుమార్


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో శ్రావణ్‌కుమార్

శాలిగౌరారం, ఫిబ్రవరి16 :మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని జాలోనిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు చీమల శ్రావణ్‌కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశాడు. ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసి శాలువాతో సత్కరించినట్లు ఆయన తెలిపారు.

నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించే వేడుకలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం, వృక్షార్చన, ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్, మొక్కల నాటింపు, మధ్యాహ్నం 2 గంటలకు మండలంలోని అన్నారం గ్రామంలో కేవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

హాలియాలో

హాలియా : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ఆధ్వర్యంలో హాలియాలో ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మూసీ బ్రిడ్జిపై

శాలిగౌరారం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని గురజాల-మానాయికుంట గ్రామాల మధ్య ఉన్న మూసీ బ్రిడ్జిపై నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బుద్ధవనాన్ని సందర్శించిన అటవీశాఖ అధికారి

బుద్ధవనంలో అటవీశాఖ అధికారులు

నందికొండ, ఫిబ్రవరి 16 : జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ తన మిత్రులతో కలిసి ఆదివారం బుద్ధవనాన్ని సందర్శించారు. మహాస్తూపం, జాతక పార్కు, అవకాన బుద్ధ, స్తూపపార్కు, ధ్యానమందిరాన్ని వారు సందర్శించారు. వారి వెంట స్థానిక అటవీశాఖ అధికారి రమేశ్, టూరిజం గైడ్ సత్యనారాయణ ఉన్నారు.

బేతవోలులో కాంగ్రెస్ నాయకుల ఘర్షణ

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

చిలుకూరు, ఫిబ్రవరి 16: మండలంలోని బేతవోలు గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామంలోని పురాతన సీతారామచంద్రస్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం ఆలయ చైర్మన్ పెండ్యాల వీరస్వామి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అక్కడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులైన మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ భర్త నాగయ్య వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. గొడవ పెరిగి పెద్దదవడంతో ఇరువర్గాల వారు రాళ్లు విసురుకున్నారు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. వట్టికూటి నాగయ్య వర్గానికి చెందిన వెంకటనర్సు అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఘర్షణ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని చెదరగొట్టడంతో సమస్య సద్దుమణిగింది. కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, చిలుకూరు, కోదాడ టౌన్ ఎస్ఐలు రాంబాబుగౌడ్, అనిల్‌రెడ్డి గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రత్యేక బలగాలతో పికెటింగ్ నిర్వహిస్తున్నారు. ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

రిజర్వేషన్ల పేరుతో ఎన్నికల వాయిదా సరికాదు

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

గరిడేపల్లి, ఫిబ్రవరి 16: రిజర్వేషన్ల పేరుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడం సరికాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల పాలకవర్గాలు రద్దయి సంవత్సరం దాటినా ఎన్నికలు జరుపకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు తీరడం లేదని, వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ల సమస్యలపై చర్చ జరిపి ఎన్నికలను నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై కపట ప్రేమను చూపుతుందని విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 18,19 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, మట్టయ్య, నారాయణ, ఆకుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద వాహనాలను దారి మళ్లిస్తున్న పోలీసులు

జాతీయరహదారిపై వాహనాల దారి మళ్లింపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 : సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి గుట్టపై ఆదివారం ప్రారంభమైన పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి నుంచి దారి మళ్లిస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజవాడకు వెళ్లాల్సిన వాహనాలు నల్లగొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు.

కోదాడ వద్ద..

కోదాడ రూరల్: పెద్ద